## క్లుప్తంగా

### విదేశీ విద్యపై పెరిగిన ఆసక్తి

సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థుల్లో విదేశీ విద్య పట్ల ఆసక్తి అంతకంతకూ రెట్టింపవుతోందని, విదేశీ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం గత ఏడాది 1.3 మిలియన్ల మంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలను ఎంచుకున్నారని ఆస్ట్రేలియాకు చెందిన ఐడీపీ ఎడ్యుకేషన్ రీజనల్ డైరెక్టర్ పీయూష్‌కుమార్ వెల్లడించారు. కొత్తపేటలో నూతన శాఖను గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 5 0ఏళ్లకు పైగా ఈ రంగంలో ఉన్న తమ సంస్థకు దేశంలో 71 చోట్ల కార్యాలయాలు ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు తాము పూర్తి సేవల్ని అందిస్తున్నామన్నారు.

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట: స్వచ్ఛంద సంస్థలు, వివిధ ఆస్పత్రుల నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బాలాజీనగర్ శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో ఓనస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు శేఖర్ 250 మందిని పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కాలనీ సంక్షేమ సంఘ ప్రతి నిధి ముదుపు సందీప్‌రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

### పేద యువతుల వివాహాలకు చేయూత



నాగోలు: నిరుపేదలకు ఉప్పల ఫౌండేషన్ చేయూత అందిస్తోందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. గురువారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు అమ్మాయిల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. సంగారెడ్డి చెందిన గౌరీప్రసన్న, కరీంనగర్‌కు చెందిన పుష్ప, అరుణ వివాహం కోసం గురువారం తన క్యాంప్ కార్యాలయంలో వాటిని ఆయన అందజేశారు.

### తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లైన్, మంచి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ధీరజ్‌రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు ముంత రాములు యాదవ్, బీజేపీ నాయకులు సతీష్, నాను తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రగతి డిగ్రీ కాలేజ్ ఫ్రెషర్స్‌డే



మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలు చేరుకోవడానికి సాధన చేయాలన్నారు. కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్లు పి.రాంరెడ్డి, సీతారాంరెడ్డి, చిన్నారెడ్డి, ప్రిన్సిపాల్ జయచందర్ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: విద్యుత్ సంబంధిత మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్ల శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శంకేశ్వరబజార్ టెంపుల్, గీతాంజలి స్కూల్, శిశు మందిర్, ఖాజాబాగ్, విష్ణునగర్, పాంపుట్ట, ఆదర్శనగర్, మదర్సా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు కరణ్‌బాగ్, జీఏ పార్క్, జీఏ కాలనీ, నియోరాయల్ స్కూల్, శ్రీనివాస కమ్యూనిటీహాల్, రామాలయం, పద్మావతి కల్యాణ మండపం, కెనరా బ్యాంక్, సరూర్‌నగర్ ట్యాంక్ రోడ్, జయానగర్, సైదాబాద్ 2ఆర్‌టీ, తిరుమల మెడికల్‌హాల్, వంశీ అపార్ట్స్, వెంగళరావు పీటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ వివరించారు.

# 'కంటి వెలుగు'కు స్పందన భళా

- పెద్ద ఎత్తున తరలివస్తున్న ప్రజలు
- పరీక్షల నిర్వహణపై సంతృప్తి
- కొందరికి అక్కడికక్కడే కళ్లద్దాల పంపిణీ
- అవసరమైన వారిని సరోజినీదేవి ఆస్పత్రికి సిఫారసు




కంటి అద్దాలను అందజేస్తున్న డీసీ మారుతీ దివాకర్

ఎల్బీనగర్: కంటి వెలుగు పథకానికి జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో అనూహ్య స్పందన లభిస్తోంది. మొత్తంమీద 37 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల ద్వారా రోజుకు సుమారు 400 మందికి కంటి పరీక్షలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కంటి సమస్యలతో బాధపడుతూ పరీక్షల కోసం వచ్చే వారితో పలు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. పరీక్షల కోసం వచ్చే వారు అత్యధికంగా పేదలే వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోందని పలువురు పేర్కొంటున్నారు. సుమారు వంద రోజుల పాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ఇద్దరు వైద్యాధికారులు, ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక సూపర్‌వైజర్, ఒక ఆశా వర్కర్ కూడిన బృందం వచ్చిన వారికి వైద్య సేవలు అందించనున్నారు. వీరిలో అవసరం ఉన్న వారికి కంటి అద్దాలతో పాటు మందులు అందజేయనున్నారు.

#### మూడు సర్కిళ్ల పరిధిలో పరీక్షలు ఇలా...

- జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో ఇప్పటి వరకు 17,397 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. సర్కిల్–3 పరిధిలో 5,971 మందికి పరీక్షలు చేశారు. వారిలో 1,483 మంది కళ్లద్దాలను పంపిణీ చేశారు.
- దృష్టి లోపం ఉన్న 1,925 వారి కోసం ప్రత్యేకంగా అద్దాలను అర్డర్ ఇచ్చారు.
- 971 మందిని మెరుగైన వైద్యం కోసం కంటి ఆపరేషన్ల కోసం సరోజినీదేవి ఆస్పత్రికి సిఫారసు చేశారు.

#### సర్కిల్–4 పరిధిలో...

సర్కిల్ పరిధిలో వివిధ కేంద్రాల వద్ద ఇప్పటి వరకు 4,690 మందికి పరీక్షలు నిర్వహించారు. 1,296 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయగా... దృష్టి లోపం ఉన్న 1696 మందికి ప్రత్యేకంగా అద్దాల తయారీకి ఆర్డర్ ఇచ్చారు. కంటి ఆపరేషన్ల కోసం 444 మందిని సరోజిని ఆస్పత్రికి సిఫార్సు చేశారు.

#### సర్కిల్–5 పరిధిలో...

ఎల్బీనగర్ సర్కిల్–5 పరిధిలో ఇప్పటివరకు 6,736 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 1893 మందికి అద్దాలను పంపిణీ చేశారు. 1397 మంది కోసం ప్రత్యేకంగా కళ్లద్దాల తయారీకి సిఫారసు చేశారు. ఈ సర్కిల్ పరిధిలో ఎవరినీ ఆపరేషన్ల కోసం సిఫార్సు చేయలేదని సంబంధిత అధికారులు వెల్లడించారు.

#### ఇబ్బందులు లేకుండా పరీక్షలు

కంటి వెలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించే వైద్యులు, సిబ్బందితోపాటు పరీక్షల కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని డీసీలు మారుతీదివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య తెలిపారు. మూడు సర్కిళ్ల పరిధిలోని ఆయా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు, ఇతర పరీక్షలు, ఆపరేషన్ల కోసం సరోజినీ ఆస్పత్రికి సిఫారసు చేస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం సుమారు వంద రోజులపాటు సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షల కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు నిర్వహించుకోవాలని డీసీలు సూచించారు.

## ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

**మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల**



ఎస్ఎన్‌డీపీ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్: సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఎస్ఎన్‌డీపీ అధికారులతో సమావేశమయ్యారు. ముంపు సమస్య తలెత్తకుండా చేపట్టాల్సిన నిర్మాణాల విషయమై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శంకేశ్వరబజార్ నాలా నుంచి మూసీకి వరదనీరు చేరేలా రెండవ దశ నాలా నిర్మించాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు రూ. 51 కోట్ల వ్యయంతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసారన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్నాయన్నారు. అనుమతులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఎన్‌డీపీ ఈఈ కృష్ణయ్య, డీఈ వెంకట్ కిరణ్ పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థులకు ఆర్థిక సాయం



విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ హరిపురి కాలనీకి చెందిన కె.మోహన్‌రెడ్డి–నిర్మల దంపతులు చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు అమెరికాలో ఉంటున్న వారి మనుమడు అవివాన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... రూ. 50 వేల 2022–23 విద్యా సంవత్సరానికి అంటే రాబోయే వార్షిక పరీక్షలకు గృహములో ఉన్న పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థుల అత్యవసర పుస్తకాలు, స్టడీ మెటీరియల్, స్టేషనరీ కోసం ఉపయోగించాలని గృహ అధ్యక్షుడు మార్గం రాజేష్‌కు ఆయన సూచించారు. గత సంవత్సరం మనుమరాలు మోక్ష పుట్టినరోజున రూ. 2 లక్షలు, ఈ సంవత్సరం మనవడు వీవాన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ. 50 వేలను విరాళంగా ఇచ్చినందుకు వారికి గృహ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగైన జీవనశైలితో పరిపూర్ణ ఆరోగ్యం




పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య

చాదర్‌ఘాట్: ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సెంచురీ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ చైతన్య అన్నారు. గురువారం నల్లగొండ చౌరస్తాలోని అయేషా ఎడ్యుకేషనల్ సొసైటీలో సెంచురీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైత్యశిబిరాన్ని నిర్వహించారు. సొసైటీ విద్యార్థులు సహా పరిసర ప్రాంతాల ప్రజలకు వారు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెరుగైన జీవనశైలిని అనుసరిస్తే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. అందుకనుగుణంగా తమ ఆహారపు అలవాట్లను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాల మేరకు తగిన మందులు వాడాలని తెలిపారు.

## మురుగు సమస్య సత్వర పరిష్కారానికి కృషి



నందనవనంలో మురుగును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న మురుగు నీటి సమస్య శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. గురువారం నందనవనంకాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ మార్నింగ్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా సుజాతానాయక్ మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టెంపుల్ డైరెక్టర్ అనిత, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు విజయ్, శశి, కాంతమ్మ, బుజ్జిబాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**కార్పొరేటర్ భాగ్యలక్ష్మి**

మలక్‌పేట: పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం డివిజన్‌లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈస్ట్‌ప్రశాంత్‌నగర్, మూసారంబాగ్‌లలో పేరుకుపోయిన చెత్తకుప్పలు, వ్యర్థాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పరిశుభ్రత పట్ల శ్రద్ధ తీసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. చెత్తను రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వేయరాదని, చెత్తను సేకరించే ఆటోలలోనే వేయాలన్నారు. చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం పనికి రాదని స్పష్టం చేశారు. శానిటేషన్ జవాన్ రమేష్, ఎస్ఎఫ్ఏలు గణేష్, శ్రీను, నాయకులు రవీందర్‌రెడ్డి, ఉదయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం పంజేషా హాలోని కార్యాలయంలో సలీంనగర్, మూసారంబాగ్, అక్బర్‌బాగ్, శంకేశ్వర్‌బజార్, పూసలబస్తీ, ఎల్‌సీహెచ్ కాలనీ, ప్రెస్‌కాలనీ, సైదాబాద్ ప్రాంతాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆయా పథకాలు ఓ భరోసాగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సైదాబాద్ మండల ఆర్ఐ మధుసూదన్‌రెడ్డి, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు.

## యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

హస్తినాపురం: తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి నారగోని శ్రీనివాస్‌యాదవ్ గురువారం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, సాయియాదవ్, మహేశ్‌యాదవ్, విజయ్‌యాదవ్, టిల్లు యాదవ్, వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు

ఎల్బీనగర్: బీఎన్‌రెడ్డి డివిజన్ సాహెబ్‌నగర్‌లోని హజరత్ హిమామ్ అలీషా చిస్తా దర్గాలో బుధవారం రాత్రి ఉర్సు ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు ఎండీ సాబీర్‌షా, సిరాజ్‌షా, దస్తగిరి, అబిద్‌అలీ, జుబేర్, నాయకులు మహేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

# రూ.170 కోట్లతో పార్కుల అభివృద్ధి

- నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నా
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బాలాజీనగర్‌కాలనీలో పార్కు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: హెచ్ఎండీఏ నుంచి రూ. 170 కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గంలోని పార్కులను అభివృద్ధి చేశానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం, బాలాజీనగర్ కాలనీలో రూ. 31.26 లక్షలు, రూ. 18.70 లక్షలతో ఆర్టీసీ సూపర్ వైజర్స్ కాలనీలో నూతన పార్కుల నిర్మాణ పనులను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్కుల అభివృద్ధికి హెచ్ఎండీఏకు మరో రూ. 200 కోట్ల ప్రతిపాదనలను పంపామని, త్వరలోనే మంజూరు చేయిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించానని తెలిపారు. 9 ప్లే గ్రౌండ్‌లను, 13 థీమ్ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, పాతూరి శ్రీధర్‌గౌడ్, హరీష్‌రెడ్డి, జగదీష్‌గౌడ్ పాల్గొన్నారు.

**నాగోలు డివిజన్‌లో...**

సాయిభవానీనగర్ కాలనీలో రూ. 79.05 లక్షల వ్యయంతో చేపడుతున్న పార్కు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన గణేష్‌యాదవ్, తూర్పాటి చిరంజీవి, కాలనీవాసులు ఎర్పుల యాదయ్య పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో...**

డివిజన్ పరిధిలో రూ. 2.82 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను, నూతన పార్కు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. నాయకులు బండారి భాస్కర్, గోవిందాచారి, పాండాల శ్రీధర్, పారంద మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

**కొత్తపేట డివిజన్‌లో...**

నాగోలు: కొత్తపేట డివిజన్ శ్రీ రామలింగేశ్వర కాలనీలో రూ. 56, 45 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన పార్కు నిర్మాణ పనులకు కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌తో కలసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కొత్తపేట మాజీ కార్పొరేటర్ జి.వి.సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, బీజేపీ నాయకులు జంగారెడ్డి, సుందర్‌నారాయణ, కొత్త తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో రూ. 35.80 లక్షల వ్యయంతో చేపట్టనున్నట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడి సుధీర్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, రాంరెడ్డి, దాసరి జయప్రకాష్, రమేష్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, మల్లిక, విజయలక్ష్మి, శైలజ, రవిచారి, సందీప్ పాల్గొన్నారు.

# కామినేని ఆస్పత్రిలో ఠాగూర్ సినిమా సీన్ రిపీట్!

- మృతిచెందిన వ్యక్తికి చికిత్స అందించారని ఆరోపణ
- గుట్టుచప్పుడుకాకుండా మృతదేహాన్ని తరలించే ప్రయత్నం
- అడ్డుకుని ఆందోళన చేసిన కుటుంబసభ్యులు



శివకృష్ణ (ఫైల్)



ఆందోళన చేస్తున్న రోగి బంధువులు

మన్సూరాబాద్: ఇన్సూరెన్స్ డబ్బుల కోసం మృతిచెందిన వ్యకికి చికిత్సను అందించి ఠాగూర్ సినిమాలోని సీన్‌ను తలపించేలా ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్ వ్యవహరించిందని మృతుని కుటుంబసభ్యులు గురువారం రాత్రి హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మునుగెల శివకృష్ణ(35) సూర్యాపేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో లోన్ రికవరీగా ఉద్యోగం చేస్తూ భార్య ఉమా పిల్లలు అక్షత, కన్నయ్యలతో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. శివకృష్ణకు గుండెపోటు రావటంతో కుటుంబ సభ్యులు సూర్యాపేట నుంచి నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషయమంగా ఉందని ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్‌కు తరలించాలని సూచించారు. వెంటనే అదేరోజు రాత్రి 9 గంటల ప్రాంతంలో శివకృష్ణను ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్‌కు తీసుకొచ్చారు. పరీక్షించిన ఎల్‌బీనగర్ కామినేని వైద్యులు అడ్మిట్ చేసుకున్నారు. గుండె నాళాలు మూసుకుపోయాయని మూడు స్టంట్స్ వేయాలని వైద్యులు చెప్పడంతో వేయమని చెప్పామన్నారు. శివకృష్ణకు ఇన్సూరెన్స్ కార్డు ఉన్నా ఇంకా అప్రూవల్ రాలేదని డబ్బులు చెల్లించాలని పేర్కొనడంతో డబ్బులు చెల్లించారు. రోగి పరిస్థితి విషమంగా ఉందని కిడ్నీలు చెడిపోయాయని, డయాలసిస్ చేస్తున్నామని వైద్యులు తెలిపారన్నారు. డబ్బులు చెల్లించాలని ఆస్పత్రి వర్గాలు ఒత్తిడి చేయడంతో రూ. 7 లక్షలు చెల్లించామని ఇంకా డబ్బులు చెల్లించలేమని, రోగిని నిమ్స్‌కు తీసుకెళ్లామని బంధువుల పేర్కొనగా... రెండు రోజులుగా రోగిని బంధువులకు చూపించకుండా, రోగి పరిస్థితి కుటుంబసభ్యులకు తెలుపకుండా గుట్టుగా ఉంచారని ఆరోపించారు. గురువారం ఉదయం నుంచి రోగి బంధువులు, కుటుంబ సభ్యులు షిఫ్ట్ చేస్తామని మరింత ఒత్తిడి చేశారు. రాత్రి సమయంలో రోగి బంధువులు, కుటుంబ సభ్యులకు తెలుపకుండా దొంగచాటుగా రోగిని అంబులెన్స్‌లో తరలించేందుకు ప్రయత్నిస్తుండగా బంధువులు, కుటుంబ సభ్యులు గమనించి అడ్డుకుని ఆస్పత్రి వర్గాలను నిలదీశారు. అంతేకాకుండా ఆస్పత్రి ఎదుట ఆస్పత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. మృతి చెందిన వ్యక్తికి వెంటిలేటర్ ఏర్పాటు చేసి చికిత్సను అందించారని కేవలం ఇన్సూరెన్స్‌ను క్లయిమ్ చేసుకునేందుకు మృతిచెందిన వ్యక్తికి చికిత్సను అందించారని ఆరోపణలు చేస్తూ ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎల్‌బీనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు. కామినేని హాస్పిటల్స్ సూపరింటెండెంట్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో రాలేదు.

# 'కంటి వెలుగు'కు స్పందన భళా

- పెద్ద ఎత్తున తరలివస్తున్న ప్రజలు
- పరీక్షల నిర్వహణపై సంతృప్తి
- కొందరికి అక్కడికక్కడే కళ్లద్దాల పంపిణీ
- అవసరమైన వారిని సరోజినీదేవి ఆస్పత్రికి సిఫారసు



కంటి అద్దాలను అందజేస్తున్న డీసీ మారుతీ దివాకర్

**ఎల్‌బీనగర్:** కంటి వెలుగు పథకానికి జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో అనూహ్య స్పందన లభిస్తోంది. మొత్తంమీద 37 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల ద్వారా రోజుకు సుమారు 400 మందికి కంటి పరీక్షలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కంటి సమస్యలతో బాధపడుతూ పరీక్షల కోసం వచ్చే వారితో పలు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. పరీక్షల కోసం వచ్చే వారు అత్యధికంగా పేదలే వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం పేదల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోందని పలువురు పేర్కొంటున్నారు. సుమారు వంద రోజుల పాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ఇద్దరు వైద్యాధికారులు, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఒక సూపర్‌వైజర్, ఒక ఆశా వర్కర్ కూడిన బృందం వచ్చిన వారికి వైద్య సేవలు అందించనున్నారు. వీరిలో అవసరం ఉన్న వారికి కంటి అద్దాలతో పాటు మందులు అందజేయనున్నారు.

### మూడు సర్కిళ్ల పరిధిలో పరీక్షలు ఇలా...

- జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో ఇప్పటి వరకు 17,397 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. సర్కిల్–3 పరిధిలో 5,971 మందికి పరీక్షలు చేశారు. వారిలో 1,483 మంది కళ్లద్దాలను పంపిణీ చేశారు.
- దృష్టి లోపం ఉన్న 1,925 వారి కోసం ప్రత్యేకంగా అద్దాలను అర్డర్ ఇచ్చారు.
- 971 మందిని మెరుగైన వైద్యం కోసం కంటి అపరేషన్ల కోసం సరోజినీదేవి ఆస్పత్రికి సిఫారసు చేశారు.

### సర్కిల్–4 పరిధిలో...

సర్కిల్ పరిధిలో వివిధ కేంద్రాల వద్ద ఇప్పటి వరకు 4,690 మందికి పరీక్షలు నిర్వహించారు. 1,296 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయగా... దృష్టి లోపం ఉన్న 1696 మందికి ప్రత్యేకంగా అద్దాల తయారీకి ఆర్డర్ ఇచ్చారు. కంటి అపరేషన్లు కోసం 444 మందిని సరోజిని ఆస్పత్రికి సిఫార్సు చేశారు.

### సర్కిల్–5 పరిధిలో...

ఎల్‌బీనగర్ సర్కిల్–5 పరిధిలో ఇప్పటివరకు 6,736 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 1893 మందికి అద్దాలను పంపిణీ చేశారు. 1397 మంది కోసం ప్రత్యేకంగా కళ్లద్దాల తయారీకి సిఫారసు చేశారు. ఈ సర్కిల్ పరిధిలో ఎవరినీ అపరేషన్ల కోసం సిఫార్సు చేయలేదని సంబంధిత అధికారులు వెల్లడించారు.

### ఇబ్బందులు లేకుండా పరీక్షలు

కంటి వెలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించే వైద్యులు, సిబ్బందితోపాటు పరీక్షల కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని డీసీలు మారుతీదివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య తెలిపారు. మూడు సర్కిళ్ల పరిధిలోని ఆయా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు, ఇతర పరీక్షలు, ఆపరేషన్ల కోసం సరోజినీ ఆస్పత్రికి సిఫారసు చేస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం సుమారు వంద రోజులపాటు సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షల కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు నిర్వహించుకోవాలని డీసీలు సూచించారు.

## ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

**మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల**


ఎస్‌ఎన్‌డీపీ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బలాల

**సైదాబాద్:** సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఎస్‌ఎన్‌డీపీ అధికారులతో సమావేశమయ్యారు. ముంపు సమస్య తలెత్తకుండా చేపట్టాల్సిన నిర్మాణాల విషయమై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శంకేశ్వరబజార్ నాలా నుంచి మూసీకి వరదనీరు చేరేలా రెండవ దశ నాలా నిర్మించాలని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ. 51 కోట్ల వ్యయంతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసారన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్నాయన్నారు. అనుమతులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్‌ఎన్‌డీపీ ఈఈ కృష్ణయ్య, డీఈ వెంకట్ కిరణ్ పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థులకు ఆర్థిక సాయం


విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

**దిల్‌సుఖ్‌నగర్:** ఆర్‌కేపురం డివిజన్ హరిపురి కాలనీకి చెందిన కె.మోహన్‌రెడ్డి–నిర్మల దంపతులు చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు అమెరికాలో ఉంటున్న వారి మనుమడు అవివాన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... రూ. 50 వేల 2022–23 విద్యా సంవత్సరానికి అంటే రాబోయే వార్షిక పరీక్షలకు గృహములో ఉన్న పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థుల అత్యవసర పుస్తకాలు, స్టడీ మెటీరియల్, స్టేషనరీ కోసం ఉపయోగించాలని గృహ అధ్యక్షుడు మార్గం రాజేష్‌కు ఆయన సూచించారు. గత సంవత్సరం మనుమరాలు మోక్ష పుట్టినరోజన రూ. 2 లక్షలు, ఈ సంవత్సరం మనవడు వీవాన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రూ. 50 వేలను విరాళంగా ఇచ్చినందుకు వారికి గృహ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగైన జీవనశైలితో పరిపూర్ణ ఆరోగ్యం



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య

**చాదర్‌ఘాట్:** ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సెంచురీ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ చైతన్య అన్నారు. గురువారం నల్లగొండ చౌరస్తాలోని అయేషా ఎడ్యుకేషనల్ సొసైటీలో సెంచురీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సొసైటీ విద్యార్థులు సహా పరిసర ప్రాంతాల ప్రజలకు వారు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెరుగైన జీవనశైలిని అనుసరిస్తే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. అందుకనుగుణంగా తమ ఆహారపు అలవాట్లను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాల మేరకు తగిన మందులు వాడాలని తెలిపారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరం


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట:** ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం పంజేషా హాలోని కార్యాలయంలో సలీంనగర్, మూసారంబాగ్, అక్బర్‌బాగ్, శంకేశ్వర్‌బజార్, పూసలబస్తీ, ఎల్‌సీహెచ్ కాలనీ, ప్రెస్‌కాలనీ, సైదాబాద్ ప్రాంతాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆయా పథకాలు ఓ భరోసాగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సైదాబాద్ మండల ఆర్‌ఐ మధుసూదన్‌రెడ్డి, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### విదేశీ విద్యపై పెరిగిన ఆసక్తి

**సాక్షి, సిటీబ్యూరో:** విద్యార్థుల్లో విదేశీ విద్య పట్ల ఆసక్తి అంతకంతకూ రెట్టింపవుతోందని, విదేశీ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం గత ఏడాది 1.3 మిలియన్ల మంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలను ఎంచుకున్నారని ఆస్ట్రేలియాకు చెందిన ఐడీపీ ఎడ్యుకేషన్ రీజనల్ డైరెక్టర్ పీయూష్‌కుమార్ వెల్లడించారు. కొత్తపేటలో నూతన శాఖను గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 50ఏళ్లకు పైగా ఈ రంగంలో ఉన్న తమ సంస్థకు దేశంలో 71 చోట్ల కార్యాలయాలు ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు తాము పూర్తి సేవల్ని అందిస్తున్నామన్నారు.

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చంపాపేట:** స్వచ్ఛంద సంస్థలు, వివిధ ఆస్పత్రుల నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బాలాజీనగర్ శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో ఓనస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు శేఖర్ 250 మందిని పరీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కాలనీ సంక్షేమ సంఘ ప్రతి నిధి ముదుపు సందీప్‌రెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

### పేద యువతుల వివాహాలకు చేయూత



**నాగోలు:** నిరుపేదలకు ఉప్పల ఫౌండేషన్ చేయూత అందిస్తోందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. గురువారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు అమ్మాయిల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. సంగారెడ్డి చెందిన గౌరీప్రసన్న, కరీంనగర్‌కు చెందిన పుష్ప, అరుణ వివాహం కోసం గురువారం తన క్యాంప్ కార్యాలయంలో వాటిని ఆయన అందజేశారు.

### తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

**దిల్‌సుఖ్‌నగర్:** ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లైన్, మంచి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ధీరజ్‌రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు ముంత రాములు యాదవ్, బీజేపీ నాయకులు సతీష్, నాను తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రగతి డిగ్రీ కాలేజ్ ఫ్రెషర్స్‌డే



**మలక్‌పేట:** దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతి డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలు చేరుకోవడానికి సాధన చేయాలన్నారు. కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్లు పి.రాంరెడ్డి, సీతారాంరెడ్డి, చిన్నారెడ్డి, ప్రిన్సిపాల్ జయచందర్ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**సైదాబాద్:** విద్యుత్ సంబంధిత మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్ల శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శంకేశ్వరబజార్ టెంపుల్, గీతాంజలి స్కూల్, శిశు మందిర్, ఖాజాబాగ్, విష్ణునగర్, పాంపుట్ట, ఆదర్శ్‌నగర్, మదర్సా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు కరణ్‌బాగ్, జీఏ పార్క్, జీఏ కాలనీ, నియోరాయల్ స్కూల్, శ్రీనివాస కమ్యూనిటీహాల్, రామాలయం, పద్మావతి కల్యాణ మండపం, కెనరా బ్యాంక్, సరూర్‌నగర్ ట్యాంక్ రోడ్, జయానగర్, సైదాబాద్ 2ఆర్‌టీ, తిరుమల మెడికల్‌హాల్, వంశీ అపార్ట్స్, వెంగళరావు పీటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ వివరించారు.

## మురుగు సమస్య సత్వర పరిష్కారానికి కృషి


నందనవనంలో మురుగును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

**హస్తినాపురం:** డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న మురుగు నీటి సమస్య శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. గురువారం నందనవనంకాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ మార్నింగ్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా సుజాతానాయక్ మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టెంపుల్ డైరెక్టర్ అనిత, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు విజయ్, శశి, కాంతమ్మ, బుజ్జిబాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**కార్పొరేటర్ భాగ్యలక్ష్మి**

**మలక్‌పేట:** పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం డివిజన్‌లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈస్ట్‌ప్రశాంత్‌నగర్, మూసారంబాగ్‌లలో పేరుకుపోయిన చెత్తకుప్పలు, వ్యర్థాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పరిశుభ్రత పట్ల శ్రద్ధ తీసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. చెత్తను రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వేయరాదని, చెత్తను సేకరించే ఆటోలలోనే వేయాలన్నారు. చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం పనికి రాదని స్పష్టం చేశారు. శానిటేషన్ జవాన్ రమేష్, ఎస్‌ఎఫ్‌ఏలు గణేష్, శ్రీను, నాయకులు రవీందర్‌రెడ్డి, ఉదయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి


ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

**హస్తినాపురం:** తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి నారగోని శ్రీనివాస్‌యాదవ్ గురువారం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, సాయియాదవ్, మహేశ్‌యాదవ్, విజయ్‌యాదవ్, టిల్లు యాదవ్, వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు

**ఎల్‌బీనగర్:** బీఎన్‌రెడ్డి డివిజన్ సాహెబ్‌నగర్‌లోని హజరత్ హిమామ్ అలీషా చిస్తా దర్గాలో బుధవారం రాత్రి ఉర్సు ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు ఎండీ సాబీర్‌షా, సిరాజ్‌షా, దస్తగిరి, అబిద్‌అలీ, జుబేర్, నాయకులు మహేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**చైతన్యపురి:** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో రూ. 35.80 లక్షల వ్యయంతో చేపట్టనున్నట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడి సుధీర్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, రాంరెడ్డి, దాసరి జయప్రకాష్, రమేష్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, మల్లిక, విజయలక్ష్మి, శైలజ, రవిచారి, సందీప్ పాల్గొన్నారు.

# రూ.170 కోట్లతో పార్కుల అభివృద్ధి

- నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నా
- ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


బాలాజీనగర్‌కాలనీలో పార్కు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**మన్సూరాబాద్:** హెచ్‌ఎండీఏ నుంచి రూ. 170 కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గంలోని పార్కులను అభివృద్ధి చేశానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభం, బాలాజీనగర్ కాలనీలో రూ. 31.26 లక్షలు, రూ. 18.70 లక్షలతో ఆర్టీసీ సూపర్‌వైజర్స్ కాలనీలో నూతన పార్కుల నిర్మాణ పనులను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్కుల అభివృద్ధికి హెచ్‌ఎండీఏకు మరో రూ. 200 కోట్ల ప్రతిపాదనలను పంపామని, త్వరలోనే మంజూరు చేయిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరించానని తెలిపారు. 9 ప్లే గ్రౌండ్‌లను, 13 థీమ్ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి, పాతూరి శ్రీధర్‌గౌడ్, హరీష్‌రెడ్డి, జగదీష్‌గౌడ్ పాల్గొన్నారు.

**నాగోలు డివిజన్‌లో...**

సాయిభవానీనగర్ కాలనీలో రూ. 79.05 లక్షల వ్యయంతో చేపడుతున్న పార్కు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన గణేష్‌యాదవ్, తూర్పాటి చిరంజీవి, కాలనీవాసులు ఎర్పుల యాదయ్య పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో...**

డివిజన్ పరిధిలో రూ. 2.82 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను, నూతన పార్కు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. నాయకులు బండారి భాస్కర్, గోవిందాచారి, పాండాల శ్రీధర్, పారంద మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

**కొత్తపేట డివిజన్‌లో...**

**నాగోలు:** కొత్తపేట డివిజన్ శ్రీ రామలింగేశ్వర కాలనీలో రూ. 56, 45 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన పార్కు నిర్మాణ పనులకు కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌తో కలసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కొత్తపేట మాజీ కార్పొరేటర్ జి.వి.సాగర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, బీజేపీ నాయకులు జంగారెడ్డి, సుందర్‌నారాయణ, కొత్త తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# కామినేని ఆస్పత్రిలో ఠాగూర్ సినిమా సీన్ రిపీట్!

- మృతిచెందిన వ్యక్తికి చికిత్స అందించారని ఆరోపణ
- గుట్టుచప్పుడుకాకుండా మృతదేహాన్ని తరలించే ప్రయత్నం
- అడ్డుకుని ఆందోళన చేసిన కుటుంబసభ్యులు


శివకృష్ణ (ఫైల్)


ఆందోళన చేస్తున్న రోగి బంధువులు

**మన్సూరాబాద్:** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం మృతిచెందిన వ్యకికి చికిత్సను అందించి ఠాగూర్ సినిమాలోని సీన్‌ను తలపించేలా ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్ వ్యవహరించిందని మృతుని కుటుంబసభ్యులు గురువారం రాత్రి హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మునుగెల శివకృష్ణ(35) సూర్యాపేటలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో లోన్ రికవరీగా ఉద్యోగం చేస్తూ భార్య ఉమా పిల్లలు అక్షత, కన్నయ్యలతో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. వక్షకు గుండెపోటు రావటంతో కుటుంబ సభ్యులు సూర్యాపేట నుంచి నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషయమంగా ఉందని ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్‌కు తరలించాలని సూచించారు. వెంటనే అదేరోజు రాత్రి 9 గంటల ప్రాంతంలో శివకృష్ణను ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్స్‌కు తీసుకొచ్చారు. పరీక్షించిన ఎల్‌బీనగర్ కామినేని వైద్యులు అడ్మిట్ చేసుకున్నారు. గుండె నాళాలు మూసుకుపోయాయని మూడు స్టంట్స్ వేయాలని వైద్యులు చేప్పడంతో వేయమని చెప్పామన్నారు. శివకృష్ణకు ఇన్సూరెన్స్ కార్డు ఉన్నా ఇంకా అప్రూవల్ రాలేదని డబ్బులు చెల్లించాలని పేర్కొనడంతో డబ్బులు చెల్లించారు. రోగి పరిస్థితి విషమంగా ఉందని కిడ్నీలు చెడిపోయాయని, డయాలసిస్ చేస్తున్నామని వైద్యులు తెలిపారన్నారు. డబ్బులు చెల్లించాలని ఆస్పత్రి వర్గాలు ఒత్తిడి చేయడంతో రూ. 7 లక్షలు చెల్లించామని ఇంకా డబ్బులు చెల్లించలేమని, రోగిని నిమ్స్‌కు తీసుకెళ్లామని బంధువుల పేర్కొనగా... రెండు రోజులుగా రోగిని బంధువులకు చూపించకుండా, రోగి పరిస్థితి కుటుంబసభ్యులకు తెలుపకుండా గుట్టుగా ఉంచారని ఆరోపించారు. గురువారం ఉదయం నుంచి రోగి బంధువులు, కుటుంబ సభ్యులు షిఫ్ట్ చేస్తామని మరింత ఒత్తిడి చేశారు. రాత్రి సమయంలో రోగి బంధువులు, కుటుంబ సభ్యులకు తెలుపకుండా దొంగచాటుగా రోగిని అంబులెన్స్‌లో తరలించేందుకు ప్రయత్నిస్తుండగా బంధువులు, కుటుంబ సభ్యులు గమనించి అడ్డుకుని ఆస్పత్రి వర్గాలను నిలదీశారు. అంతేకాకుండా ఆస్పత్రి ఎదుట ఆస్పత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. మృతి చెందిన వ్యక్తికి వెంటిలేటర్ ఏర్పాటు చేసి చికిత్సను అందించారని కేవలం ఇన్సూరెన్స్‌ను క్లయిమ్ చేసుకునేందుకు మృతిచెందిన వ్యక్తికి చికిత్సను అందించారని ఆరోపణలు చేస్తూ ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఎల్‌బీనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు. కామినేని హాస్పిటల్స్ సూపరింటెండెంట్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో రాలేదు.